ఏపీ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కే.కోటపాడు: రాజమండ్రిలో ఈనెల 8, 9, 10 తేదీల్లో ఏర్పాటు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో రైతులను తరలిస్తున్నట్లు చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు తెలిపారు. శనివారం ఆయన సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాలేక అప్పులు తీర్చలేక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడంతో బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదని అన్నారు. వీటన్నింటిపై మహాసభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గొర్లే దేవుడు బాబు, రెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆసరా పెన్షన్: ఎమ్మెల్యే పాల్గుణ

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: వృద్ధులకు, వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 3000 పెన్షన్ ఆసరాగా నిలుస్తుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మూడు వేల పెన్షన్‌ను శనివారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి, తహశీల్దార్ నాగమ్మ, ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు సింహాచలం, కృష్ణారావు, శ్రీరాములు పాల్గొన్నారు.

చింతపల్లి: ఆడిన మాట తప్పని అన్న మన ముఖ్యమంత్రి జగనన్న అని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పథకాన్ని 3 వేల రూపాయలు చేసి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అని స్థానిక సర్పంచ్ దురియా పుష్ప లత అన్నారు. చింతపల్లి సచివాలయ - 2 పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్‌లను పంపిణీ చేశారు. నూతన పెన్షన్‌దారు కొప్పు నూకరత్నంకు మూడువేల రూపాయల పెన్షన్ అందజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

కేజీబీవీ విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వంపరంగా ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. స్థానిక పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ పాల్గొన్నారు.

వైభవంగా కోటి కుంకుమార్చన

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని వమ్మవరం గ్రామ శివారు కొత్త అగ్రహారంలో గత 11 రోజులుగా జరుగుతున్న కోటి కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా జరుగుతుంది. ప్రముఖ స్వామీజీల ఆధ్వర్యంలో జరుగుతున్న కుంకుమ పూజ హోమం వంటి మొదలైన ప్రత్యేక పూజలు జరగడంతో చుట్టుపక్కల గ్రామాలు ఎస్.రాయవరం, లింగరాజుపాలెం తదితర గ్రామాల నుండి భక్తులు వచ్చి పూజలో పాల్గొనడం జరుగుతుంది. శనివారం టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత వచ్చి పూజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, టిడిపి నాయకులు కందుల వెంకటేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, పల్లె ల బుజ్జి, తన్నీరు ఎర్రకయ్య, వజ్రపు శంకరరావు, కరణం శివ, కర్రి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల మేలు కోసమే సామాజిక సాధికార యాత్ర

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలోని అక్కయ్య పాలెం పోర్ట్ స్టేడియం జంక్షన్ కె.కె రాజు అధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర హుషారుగా సాగింది. బైక్ ర్యాలీ, భారీగా తరలివచ్చిన ప్రజలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు మంత్రులు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యుడికి మేలు చేయడమే లక్ష్యంగా సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్నా మని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్త రాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, మంత్రులు డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, శాసనసభ్యులు కరణం ధర్మ శ్రీ, పెట్ల ఉమా శంకర్, వాసుపల్లి గణేష్, గొల్ల బాబురావు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ పాల్గొన్నారు.

ప్రతిభే కొలమానం....అవధులు లేని ఉత్సాహం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రతిభే కొలమానం...అవధులు లేని ఉత్సాహం. ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న 37వ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్(యూ నిఫెస్ట్) 2023-24 దీనికి వేదికైంది. రెండవరోజున యువ భేరి కార్యక్రమంలో భాగంగా ఉదయం శాస్త్రీయ నృత్యాలు, స్పాట్ పెయింటింగ్, శాస్త్రీయ వాయిద్యం, క్విజ్, మిమిక్రీ పోటీలను ఉదయం నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి రూపకాలు, శాస్త్రీయ గాత్రం, స్పాట్ ఫోటోగ్రఫీ పోటీలను ఏయూ కన్వెన్షన్ సెంటర్, సాగరిక ఆడిటోరియం, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ వేదికల్లో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరి నుంచి 23 విశ్వవిద్యాలయాకు చెందిన 800 మంది విద్యార్థులు ఈ యూత్ ఫెస్టివల్‌లో భాగమవుతున్నారు. ది అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ (ఏఐయూ) కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, ఏయూ సమన్వయంతో నిర్వహిస్తోంది. సాంస్కృతిక పోటీలను ఏఐయూ అబ్జర్వర్ డాక్టర్ మనీష్ జంగ్ర పర్యవేక్షిస్తున్నారు. శనివారం జరిగిన పోటీలను కల్చర్ కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య పి.సునీత, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, వై.రాజేంద్ర ప్రసాద్, డీన్‌లు ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య ఏ.పల్లవి, ఆచార్య కె.బసవయ్య, ఆచార్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని వీక్షించారు.

జీఓ నెం.2 విడుదల దుర్మార్గం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కోసం 26 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల మీద ఎస్మా ప్రయోగిస్తూ జీఓ నంబర్ 2 విడుదల చేయడం చాలా దుర్మార్గమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు అన్నారు. అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే వేయి రూపాయలు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయమని అడిగితే ఎస్మా ఎలా ప్రయోగిస్తారని దొరబాబు ప్రశ్నించారు. అంగన్వాడీ సమ్మె వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని దొరబాబు హెచ్చరించారు.

విస్తృతంగా స్వతంత్ర అభ్యర్థి పర్యటన

విశాలాంధ్ర - పద్మనాభం: ఈ ఏడాది త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న నాగోతు నాగమణి పద్మనాభం మండలంలో గ్రామ, గ్రామాన విస్తృతంగా పర్యటించారు. శనివారం అనంతవరం, పెంట, కొవ్వాడ, గంధవరం, విజయరాంపురం, బాందేవపురం, విలాస్ ఖాన్‌పాలెం, మద్ది, పాండ్రంగి పంచాయతీలలోని గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థి విస్తృతంగా పర్యటించి ప్రజలతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె భీమిలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్‌డిపి అప్పలనరసింహరాజును తన స్వగ్రామమైన పాండ్రంగిలో కలిసి ఆశీస్సులు పొందారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో విజ్ఞానవిహార గుడిలోవ 44వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విశాఖ కాలేజి ఆఫ్ ఆర్ట్స్, ఏయూ ప్రధానాచార్యులు ప్రొ.ఏ.వి. నరసింహారావు కళావైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించారు. కళల పట్ల, సంస్కృతి పట్ల, తోటి మానవుల పట్ల మమకారం కలిగి ఉండాలన్నారు. 250 మంది విద్యార్థుల వివిధ చిత్రకళా ఫోటోలు (ఆర్ట్, క్రాఫ్ట్, సప్పర్), సాంఘిక శాస్త్రంలో వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బాలికాశిక్ష విద్యలో 5 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు వివిధ రకాలైన కళాత్మక వస్తువులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన విహార డైరెక్టర్, అధ్యక్షులు, కార్యదర్శి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేవుపోలవరం పాఠశాలను తనిఖీ చేసిన ఆర్జేడీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని రేవుపోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ జ్యోతి కుమారి తనిఖీ చేశారు. శనివారం ఆమె పాఠశాలను సందర్శించి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థుల వద్ద ఉన్న ట్యాబ్‌ల వినియోగంపై ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవ్వా లని ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే విద్యార్థులకు మానసి కంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏఎస్ఎన్ఏ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్ డిగ్రీ కళాశాలకు నేక్ ఏ గ్రేడ్

విశాలాంధ్ర - పాయక రావుపేట: శ్రీ ప్రకాష్ విద్యా సం స్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలకు నేక్ ఏ గ్రేడ్ లభించిందని విద్యా సంస్థల అధినేత సి.హెచ్.వి.కే. నరసిం హారావు తెలిపారు. కళాశాలలో ఉన్న అన్ని ప్రమా ణాలను పరిగణనలోనికి నేషనల్ అసెస్మెంట్, అక్రిడిటిషన్ కౌన్సిల్ నిర్వహించిన కఠినమైన మూల్యాంకన ప్రక్రియను అనుస రించి, 3.11 గ్రేడుతో జాతీయ స్థాయిలో ఏ గ్రేడ్ ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో నేక్ ఏ గ్రేడ్ గుర్తింపు పొందిన ప్రథమ డిగ్రీ కళాశాల అని హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు తమను మరింత ఉన్నతంగా భావి తరాల అభ్యున్నతికై కృషి చేసేలా ప్రేరణ నిస్తుందని తెలిపారు.

అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం చట్ట విరుద్ధం

విశాలాంధ్ర - అనంతగిరి: అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం చట్ట విరుద్ధమని సీఐటీయూ మండల కార్యదర్శి కిల్లో మోస్య అన్నారు. శనివారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగిస్తు తీసుకొచ్చిన జీఓ నెంబరు 2 చట్ట విరుద్ధం అని అన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలని అంగన్వాడీ అక్క చెల్లెమ్మలు కోరితే ఈ రకంగా బెదిరింపులకు పాల్పడడం తగదన్నారు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలో గల నక్కలపుట్టు గ్రామంలో జన సేన మండల నాయకుడు మజ్జి.మ హేష్, ఉమ్మడి విశాఖ(జిల్లా) కార్య నిర్వహన కమిటి సభులు పరదాని సురేష్ ఆధ్వర్యంలో కిల్లో వెంకట్ ఓలిబిలి మహేష్ బోయిని రాంబాబు, పొట్నోరి చీరంజీవి, పాడి అరుణ్ తదితరులు జనసేనలో చేరారు. అరకు నియోజకవర్గం ఇంచార్జ్ చెట్టి చిరంజీవి, ఉమ్మడి విశాఖ జిల్లా సయుక్త కార్యదర్శి కొండేటి లక్ష్మణరావులు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవనకళ్యాణ్ సిద్ధాం తాలు, పార్టీ ఆశయాలకు ఆకర్షితులైన యువత, విద్యార్థులు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు ఇచ్చి పార్టీని బలోపేతం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలపై అనునిత్యం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ బలోపేతానికి ప్రజలంతా విరివిగా విరాళాలు ఇచ్చి, పార్టీ బలోపేతానికి సహకరించాలని సీపీఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం నుంచి పలుచోట్ల విరాళాల సేకరణ ప్రారంభించిన ఆయన పాడేరు టౌన్‌లో, డోర్ టు డోర్ షాపులలో విరాళాలు సేకరిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. విరాళాలతోనే ప్రజా సమస్యలపై, ప్రజా ఉద్యమ నిర్మాణానికి ఖర్చు పెడుతు ఒటామని, విరాళాలు ఇచ్చి ప్రజా ఉద్యమానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా నాయకులు కూడ రాధాకృష్ణ, అమర్, సింహాచలం, ఎం.లక్ష్మణరావు, రాజశేఖర్, చంటి బాబు, ఎస్.లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకుని ఓటు అడుగుతున్నాం

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర - కశింకోట: రాష్ట్రంలో పేదవాడికి ప్రభుత్వం చేస్తున్న పండగ ఈ పింఛన్ల పంపిణీ అని మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. కశింకోటలో శనివారం వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు ఆధ్వర్యంలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపి డాక్టర్ బి.వి.సత్యవతి, నియోజకవర్గ ఇన్‌చార్జి మలసాల భరత్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ కశింకోటలో 15కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. కొద్ది రోజుల్లో మరో కోటి రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి జరగడానికి ముఖ్య కారణం నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం మళ్ల బుల్లి బాబు మమ్మల్ని సంప్రదించడమే కారణం అని అన్నారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు డాక్టరు కే.విష్ణుమూర్తి, రాష్ట్ర వాటర్ వాష్ చైర్మన్ దిలిప్ కుమార్ , మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీను, ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ నాయుడు, గోర్లి సూరిబాబు, మండల వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర నేత ఎల్.వి.రమణ

విశాలాంధ్ర - నర్సీపట్నం: ప్రభుత్వ ఆసు పత్రిలో నిరుపేద రోగులకు సేవ చేస్తూ ఆసుపత్రికి పేరు తీసుకువస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్.వి.రమణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో కార్మికుల సమావేశం జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 549 ప్రకారం 16వేలు రూపాయలు జీతం జిల్లాలో అమలు చేయక పోవడం అన్యాయ మన్నారు. సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం చట్టం ప్రకారం జీతాలు చెల్లించకపోయినా దాని పర్యవేక్షణ చేయాల్సిన వైద్యాధికారుల నిర్లక్ష్యం తగదన్నారు. ప్రతి 6 నెలలకోసారి ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టాలని, పని వేళలు 8 గంటలు మాత్ర మే షిఫ్ట్ డ్యూటీలు అమలు చేయాలని, నెలకు 4 వారాంతపు విశ్రాంతి దినములతోపాటు సంవత్స రానికి 8 కార్మిక సెలవులు, ప్రతి 20 పని దినము లకు ఒక వేతనంతో కూడిన సంవత్సరానికి 15 సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. నరేంద్రకి వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూని యన్ (ఏఐటీయూసీ) అనకాపల్లి జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ, వాయిబోయిన శేఖర్, యూనియన్ నాయ కులు ఉదయ్, బాబురావు, అప్పలరాజు, వరలక్ష్మి, మల్లేశ్వరి, పార్వతి, సత్యవతి పాల్గొన్నారు.

బీఆర్‌టీఎస్ రోడ్డు పనులను జీవీఎంసీ కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ పరిధిలో గల జ్ఞానా పురం నుండి పెందుర్తి వరకు బి.ఆర్.టి.ఎస్ రోడ్డు మరమ్మతులను, పెయిం టింగు పనులను వెంటనే పూర్తిచేయాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఐదు, ఎనిమిది జోన్‌లలోని బి.ఆర్.టి.ఎస్ రోడ్డును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ 5వ జోన్ పరిధిలోని జ్ఞానాపురం నుండి ఎన్ఏడి వరకు బిఆర్టిఎస్ రోడ్డును పరిశీలించారు. తదుపరి 8వ జోన్ పరిధిలోని ఎన్ఏడి నుండి పెందుర్తి బిఆర్టిఎస్ రోడ్డును పరిశీలించి సెంటర్ మీడియన్ గ్రిల్స్, డివైడర్స్, ఫుట్ పాత్ లకు మరమ్మత్తులు చేపట్టి ఆకర్షణమైన పెయింటింగ్ వేయాలని సూచిం చారు. జ్ఞానాపురం నుండి పెందుర్తి వరకు ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను, అనధికారిక హోర్డిం గులను, ఫుట్‌పాత్‌లపై అనవసరమైన పోల్స్‌ను వెంటనే తొలగిం చాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును ఆదేశించారు.

ఉక్కు ప్రజల సంపద

విశాలాంధ్ర - గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగారం ప్రజల సంపదని, ఈ సంపదను దోచుకునే హక్కు కేంద్రానికి లేదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేప డుతున్న రిలే దీక్షలు శనివారం 1059వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఎం.ఎం. ఎస్.ఎం, ఎస్‌టిఎం విభాగాలకు చెందిన ఉద్యో గులు పాల్గొ న్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ మాట్లా డుతూ విశాఖ ఉక్కు కర్మాగారం పోరాటాలతో ఏర్పాటైందని, ఇలాంటి కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గ మన్నారు. నిర్వాసితుల త్యాగంతో ఏర్పాటైన ఈ కర్మాగారాన్ని ఉద్యమాల ద్వారానే కాపాడుకుం టామని అన్నారు. ఈ దీక్షల్లో గుర్తింపు యూని యన్ నాయకులు మసేన్ రావు, కే.రాజ బాబు, ఎన్.రామారావు, డి.దేముడు, డి.రమేష్, జి.ఆనం ద్, మోహన్ కుమార్, వర్మ రాజు, కోయిలాడ శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గెడ్డం బుజ్జిని కలిసిన వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట: రానున్న ఎన్ని కలను దృష్టిలో ఉంచుకొని జనసేన పాయకరా వుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండలంలోని గుంటపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. రాష్ట్రస్థాయిలో టీడీపీ, జనసేన పార్టీలు రానున్న ఎన్నికల్లో కలిసి పనిచేయాలని రెండు పార్టీల అధిష్టానాలు నిర్ణయించింది. అయితే మొదటి నుంచి పొత్తులో జనసేనకు టికెట్ కేటాయించాలని, టిడిపికి కేటాయిస్తే తాము వంగలపూడి అనితకు సపోర్ట్ చేయమని గెడ్డం బుజ్జి చెబుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో వంగల పూడి అనిత, గెడ్డం బుజ్జిని కలిసి పలు అంశాలను చర్చించారు. రాబోయే ఎన్నికల్లో ఎవరికి టికెట్ కేటాయించినా కలిసి పనిచేయాలని చర్చించుకు న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, ఏజర్ల వినోద్ రాజు, కొప్పిశెట్టి వెంకటేష్, లాలం కాసినాయుడు, కంకిపాటి వెంకటేశ్వరరావు, యాళ్ళ వరహాల బాబు, మల్లపురెడ్డి రమాకుమారి, జనసేన నాయ కులు అంగూరి లక్ష్మి శివకుమారి, నారపరెడ్డి పద్మా వతి, జగ్గన్న దొర, పల్లి దుర్గారావు పాల్గొన్నారు.

కదలి రా...కార్యక్రమంతో వైసీపీలో వణుకు

విశాలాంధ్ర - భీమిలి: టీడీపీ అధినేత రూపొందించిన కదలి రా..! కార్యక్రమం రూపకల్పనతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో వణుకు మొదలైందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం భీమిలి జోన్ 3వ వార్డు నేరెళ్లవలస కాలనీలో ఏర్పాటు చేసారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చి ప్రతీ ఒక్కరిని ఆదుకుంటామని చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రోజు సంజీవకుమార్, కంచెర్ల కామేష్, అల్లిపిల్లి సతీష్, అల్లిపిల్లి గురువులు, వియ్యపు అప్పలనాయుడు, రేగాని శంకర్, మహమ్మద్ రిజ్వాన్, లక్ష్మీపతి, కళ్యాణ్ శర్మ, కర్రి పైడిరాజు, నల్లా రాజు, వాసుపల్లి వంశీ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో పారిశుధ్య కార్మికులు తమకు వేత నాలు పెంచాలంటూ రెండవ రోజు కూడా ఆందోళన చేపట్టారు. తమకు నెలకు 6000 రూపాయలు మాత్రమే ఇస్తున్నా రని, వాటిని 18 వేల రూపాయలకు పెంచి ప్రతినెల జీతాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆందోళన చేపట్టారు.

ముగిసిన చందన దీక్షల విరమణ

విశాలాంధ్ర- సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ సింహాద్రినాథుని మండల 32రోజుల చందనదీక్షల విరమణ (తిరుముడి) కార్యక్రమం ఘనంగా ముగిసింది. కార్యనిర్వహ ణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. తిరుముడి కార్యక్రమంలో సుమారుగా 1200 మంది చందన స్వాములు దీక్షను విరమించారు. దీక్ష విరమించే స్వాములకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం వారు ముందు జాగ్రత్తగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈఓ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుండి ఇంతమంది చందన స్వాములు చందన దీక్షనుభూని కొండపై ఆస్వామిచెంత తిరుముడి చేయటం మాకెంతో ఆనందంగా ఉందన్నారు.

ఎమ్మెల్యేను అడ్డుకున్న మహిళలు

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ వైసీపీ సర్కార్ చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలుచోట్ల ఎమ్మెల్యేలకు చేదు అనుభవాలు ఎదురవుతూనే ఉన్నాయి. అనేక చోట్ల ఎమ్మెల్యేలను ప్రజలు అడ్డుకుం టున్నారు. తమ సమస్యలు పరిష్కరిం చకుండా ఎందుకు వచ్చారంటూ నిలదీస్తున్నారు. సింహాచలం పరిసర ప్రాంతం అయిన విజినిగిరిపాలెంలో మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుకు మహిళలు గట్టి షాక్ ఇచ్చారు. పంచగ్రామాల భూ సమస్య పరిష్కరించకుండా ఎందుకు వచ్చారని ఎమ్మెల్యేను నిలదీశారు. అయితే మహిళలు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండానే ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అక్కడి నుంచి నెమ్మదిగా జారుకున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - పరవాడ: జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెంలోని శ్మశాన వాటికలో జీవీఎంసీ నిధులు సుమారు కోటి 91లక్షల నిధులతో జరుగుతున్న నిర్మాణ పనులను ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల వివరాలను అధికారులను, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గీతంలో ది హిడెన్ స్ప్రౌట్స్ విద్యార్థుల సందడి

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ది హిడెన్ స్ప్రౌట్స్‌కు చెందిన దివ్యాంగ బాలలు శనివారం సందడి చేశారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఈ నెల 10, 11 తేదీలలో నిర్వహించనున్న జాతీయ స్థాయి యువజనోత్సవం గీతం ఎక్సలెన్స్ మీట్ 2024లో భాగంగా నిర్వాహకులు దివ్యాంగ బాలల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు హిడెన్ స్ప్రౌట్స్ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జెమ్24 నిర్వహణ కమిటీ సీఈఓ ఇందుకూరి వర్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాసం పూజలు

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు అభిషేకాది నిత్య కార్యక్రమాలు పూర్తి చేశారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజ వాహనం పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకిలో తిరువీధి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

విశాలంధ్ర - అచ్యుతాపురం: అచ్యుతాపురం గ్రామంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు శనివారం ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో రామభక్తులు పాల్గొని అన్ని వీధుల్లో ఊరేగింపు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ కూండ్రపు వెంకు నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్వారపురెడ్డి బాబ్జి, క్రైట్స్ కళాశాల కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, గ్రామ పెద్దలు కూండ్రపు రమణ, కూనిశెట్టి రమణ, లాలం కృష్ణ, చింతకాయల రాజు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: తమ న్యాయమైన సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ మాడుగులలో అంగన్వా డీలు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 26వ రోజుకు చేరు కుంది. ఈ సందర్భంగా ప్రాజెక్టు యూనియన్ నాయకులు ఆర్.రామలక్ష్మి, డి.పార్వతి, ధనలక్ష్మి మాట్లాడుతూ తమకు తమ వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలన్నారు. ఐసీడీఎస్‌కు నిధులు పెంచాలని, మెరుగైన మెనూ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె చేస్తామన్నారు.

అందుబాటులోకి నూతన గెలాక్సీ ఎస్ సిరీస్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విప్లవాత్మక మొబైల్ అనుభవం, జీవిస్తున్న, కనెక్ట్ అవుతున్న మరియు సృష్టించే విధానాన్ని సమూలంగా మార్చడానికి రూపొందించబడిన తాజా గెలాక్సీ ఆవిష్కరణలతో నూతన మొబైల్ రాబోతుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ ఇంకా అత్యంత తెలివైన మొబైల్ అనుభవం కోసం అధిక ప్రమాణాన్ని సెట్ చేస్తుందన్నారు. జనవరి 17న, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ శాన్ జోస్‌లో అన్‌ప్యాక్డ్‌ని నిర్వహిస్తుందన్నారు. గెలాక్సీ అన్‌ప్యాక్డ్2024 గురించి రాబోయే అన్ని టీజర్‌లు, ట్రైలర్‌లు వార్తల కోసం న్యూస్ డాట్ సాంసంగ్ డాట్ / ఇండియాలో చూడవచ్చు అన్నారు.

పేపర్ ఆధారిత ప్యాకేజింగ్‌ను ఆవిష్కరించిన ఐటిసి సన్‌ఫీస్ట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఐటిసి సన్‌ఫీస్ట్ ఫార్మ్‌లైట్ అనేది ఐటిసి ఫుడ్స్ నుండి ఆరోగ్యకరమైన బిస్కెట్‌ల శ్రేణి, 100 శాతం వెలుపలి పేపర్ బ్యాగ్ ప్యాకేజింగ్‌లో, తను కొత్తగా అందిస్తున్న సన్‌ఫీస్ట్ ఫార్మ్‌లైట్ డైజెస్టివ్ బిస్కెట్ ఫ్యామిలీ ప్యాక్‌ను విడుదల చేసింది. ప్యాకేజింగ్ విధానంలో పరిశ్రమలోనే మొదటి ఆవిష్కరణగా, ఈ చర్య బిస్కెట్ విభాగంలో బ్రాండ్‌ను ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచేలా చేసిందని ఆ సంస్థ ప్రతినిధి ఆలీ హరీష్ షేర్ చెప్పారు. ఈ సరికొత్త ఆవిష్కరణ ప్లాస్టిక్‌ను తగ్గించడం, అలాగే వినియోగదారులను తమ రోజువారీ కొనుగోళ్లలో స్థిరమైన ఎంపికలు చేసేలా ప్రోత్సహించడం కోసం, బ్రాండ్ చేసే ప్రయత్నానికి అనుగుణంగా ఉంటుందని తెలిపారు.

శ్రీరాముని అక్షింతలు వితరణ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన అయోధ్య శ్రీరాముని పూజిత పవిత్ర అక్షింతల వితరణ కార్యక్రమం ఎంతో ఘనంగా మాజీ మంత్రివర్యులు ఆర్.ఎస్ అప్పల నరసింహారాజు చేతుల మీదగా జరిగింది. ప్రతి గడపగడపకు వెళ్లి శ్రీరాముని చరిత్రను అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం భారతీయులు ,ప్రతి హిందువులు శ్రమ ఫలితమని లోకానికి ఆదర్శ పురుషుడైన శ్రీరామునికి అయోధ్యలో రామ మందిరం నిర్మించడం ఎంతో గొప్ప విషయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొసర అప్పలనాయుడు, మహంతి అప్పల రమణ, తదితర గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

పింఛన్ మంజూరు చేయాలి

విశాలాంధ్ర - జీకేవీధి: తమకు పింఛన్ మంజూరు చేయాలని పెదవలస పంచాయతీ రంపుల గ్రామానికి చెందిన ఎస్ కె.సుల్తాన్ కోరుతున్నారు. తన వయస్సు 60 అని, సుమారు మూడు నాలుగు సార్లు సచివాలయంలో దరఖాస్తు చేశానన్నారు. అయినా తనకు పింఛన్ మంజూరు కాలేదని వాపోయాడు. తనకు ఎవరూ లేరని, ఒంటరిగా ఉంటున్నానని, తక్షణమే తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరారు.

రోడ్డుప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని సొంట్యం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాల అపస్మారిక స్థితికి చేరుకున్నాడు.విశాఖ అగనంపూడి ప్రాంతానికి చెందిన కోరుకొండ హేమంత్ కుమార్ (19) భీమిలిలో జెసిబి డ్రైవర్ కి హెల్పర్ గా పనిచేస్తున్నాడు. కాగాశుక్రవారం రాత్రి బైక్ పై ఆనందపురం- పెందుర్తి రోడ్ లో వెళ్తుండగా మండలంలోని సొంట్యం ఎన్ఎస్ఆర్ఐటి కళాశాలకు సమీపంలో ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీకొన్నాడు. ఈ సంఘటనలో హేమంత్ కుమార్ తలకు చేయికి బలమైన గాయం తగిలి తీవ్ర అపస్మారక స్థితిలో ఉన్న ఈ యువకుడిని108 వాహనంపై ఆసుపత్రికి తరలించారు. ఈ కేసుని ఆనందపురం పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్వాడి సమ్మెపై ఎస్మా ప్రయోగం తగదు

విశాలాంధ్ర - చోడవరం: వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు తలపెట్టిన సమ్మెపై అధికార ప్రభుత్వం ఎస్మా ప్రయోగంతో జీవో నెంబర్ 2ను విడుదల చేయడాన్ని నిరసిస్తూ కొత్తూరు జంక్షన్ లో అంగన్వాడీలు శనివారం తీవ్ర నిరసనలు తెలిపారు. ఎస్మా...గిస్మ జాంతానై అంటూ నినదించారు. ఎంత నిర్బందాన్నైనా ఎదుర్కొంటామని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను విడిచి పెట్టేది లేదని అన్నారు. జీవో 2 కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహరి స్తుందని, గతంలో ఇందిరాగాంధీ, జయలలిత వంటి వారికే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నిర్బంధాన్ని ప్రయోగిస్తే మరింత ఉధృతం అవుతుందని హెచ్చరిక చేశారు. ప్రభుత్వం వెంటనే జీవోను రద్దు చేయాలని అంగన్వాడీల సమ్మె విరమణకు వారి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.కాంతం, సూర్యకాంతం, మహాలక్ష్మి ఇతర అంగన్వాడి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీకేవీధి: అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 2ను జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత 26 రోజులుగా శాంతియుతంగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారన్నారు. ఇప్పుడు ఎస్మా చట్ట పరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదం విధించడం సరైంది కాదన్నారు. తక్షణమే ఈ జిఒను ఉపసంహరించుకోవాలన్నారు.

మాజీ నీటి సంఘం అధ్యక్షులు సంజీవరావు మృతి



విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో పెద్దిపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మండల మాజీ నీటి సంఘం అధ్యక్షులు కూరాకుల సంజీవరావు శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. నీటి సంఘంలో అనేక సేవలు అందించారు.ఆయన లేని లోటు పార్టీకి పెద్ద లోటు అని, అలాగే కుటుంబానికి పెద్ద దిక్కున కోల్పోయామని కుమారుడు కూరాకుల వెంకటేష్ తెలిపారు.

బ్రేకులు ఫెయిలై వివాహితను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద బస్సు బ్రేకులు పట్టకపోవడంతో 50 సంవత్సరాలు వివాహితను ఢీకొట్టిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి మాడుగుల మండలం కింతలి గ్రామానికి చెందిన శీతల ధర్మరాజు (50) వైజాగ్ నుంచి చోడవరం వచ్చింది. చోడవరం నుంచి కింతలి వెళ్ళడానికి బస్సు కోసం వెయిట్ చేస్తుండగా, అనకాపల్లి డిపోకు చెందిన బస్సు కింతలి వెళ్లడానికి చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వస్తుండగా బ్రేకులు ఫెయిల్యూర్ అయి డివైడర్ ని గుద్దినది, ఆమె డివైడర్ దగ్గరే ఉండటంతో, ఆమెకు కుడికాలు ఫ్రాక్చర్ అయ్యింది. స్థానికులు 108కు ఫోన్ చేసి చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రధమ చికిత్స చేసి అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కు తరలించారు.

53 సంవత్సరాల మధురానుభూతులు పంచుకున్న స్నేహితులు

విశాలాంధ్ర-రాంబిల్లి: ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తాము చదువుకునే రోజులు చేసే అల్లరి స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు వారితో కలిసి ఆడిన ఆటలు చిన్న చిన్న గ్యాంగ్‌లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 60 సంవత్సరాల నిండిన ప్రాయంలో కూడా వారంతా కలుసుకుని ఆనందంగా గడిపారు.వీరంతా 56 సంవత్సరాల క్రితం కశింకోట గ్రామంలో గల ఉన్నత పాఠశాలకి చెందిన 1966-67 సంవత్సరంలో ఎస్ ఎల్ ఎస్ సి చదువుకున్న పూర్వ విద్యార్థులు 53 సంవత్సరాల తరువాత ఆహ్లాద కర ప్రాంతమైన రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో గల అతి ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలో ఒక వేదిక వద్ద శనివారం నాడు కలుసుకున్నారు.రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామానికి చెందిన వసంతవాడ పురుషోత్తమరాజు కూడా ఇదే బ్యాచ్ కి చెందడంతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తమ స్నేహితులతో చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

పర్యాటక ప్రాంతంలో పారిశుద్ధ్య లోపం

విశాలాంధ్ర - చింతపల్లి : - ఆంధ్ర కాశ్మీర్ గా పేరెన్నికగన్న లంబసింగి పర్యాటక ప్రాంతంలో పారిశుద్ధ్య లోపం రాజ్యమేలుతుంది. శని, ఆదివారాలలో పర్యాటకులతో క్రిక్కిరిసిపోతున్న లంబసింగి తాజంగి తదితర ప్రాంతాలలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే దర్శనమిస్తుంది. మైదాన ప్రాంతాల నుంచి వచ్చే పర్యటకులు మన్య ప్రాంతంలోని అందాలను తిలకిస్తున్న నేపథ్యంలో పర్యటకులు వెంట తీసుకు వచ్చిన తినుబండరాలను తిని వ్యర్థాలను ఎక్కడ బడితే అక్కడ పడవేయడమే కాకుండా కాటేజీలు, గూడరాల చెంత మద్యం బాటిళ్లు, చెత్తతో దర్శనమిస్తున్న పరిస్థితి. ఇటువంటి దుర్భర పరిస్థితుల వలన ఆ ప్రాంతంలో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో మైదాన ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు ఈ ప్రాంతం ఆహ్లాదకరంగాను, స్థానికులకు సమస్యల చింత గాను తయారైంది. కాటేజీలు, గుడారాల నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా పర్యాటకులను ఆహ్వానిస్తూ పర్యావరణ పరిరక్షణను గాలికి వదిలేస్తున్నారు. దీంతో అపారిశుధ్యానికి కేంద్రంగా ఆంధ్ర కశ్మీర్ తయారవుతుంది. ఇటువంటి వాటిని నియంత్రించవలసిన పాలకులు, ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారు. కాటేజీలు, గుడారాల యజమానులపై పంచాయతీ పరంగా తీసుకోవాల్సిన చర్యలు లేవని ఈ ప్రాంతీయులు ఆరోపిస్తున్నారు.

కూలీలుగా మారుతున్న భూస్వాములు

విశాలాంధ్ర - అనంతగిరి: తాత ముత్తాతలు సంపాదించిన భూములు ఉన్నా కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నామని పెద్ద గంగవరం గ్రామంలో నివసిస్తున్న గిరిజనేతరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము భారతీయ పౌరులమా లేక వేరే దేశం నుంచి వలస వచ్చి జీవిస్తున్నామా అనే ప్రశ్నలు మాలో తలెత్తుతున్నాయని బోరుమంటున్నారు. వందల ఎకరాలు భూములు మాకు ఉన్న ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు వల్ల తమ జీవనోపాధికి ఏమాత్రం ఉపయోగపడట్లేదు అని విలపిస్తున్నారు. మేము 5 తరాలుగా ఇక్కడే జీవనం సాగిస్తున్నామని అయినప్పటికీ మా భూములు ఉన్నా మాకు ఏ విధమైన ఉపయోగం కలగట్లేదు అని ఈ ప్రాంతవాసులు తెలిపారు. ఎకరాల కొద్ది భూములు ఉన్నా, 150 మందికి పట్టాలు కలిగి ఉన్న భూమి మీద హక్కు లేకుండా ఉందన్నారు. ఈ విషయంపై కోర్టులకు వెళితే మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ ఇక్కడ అధికారులు మాత్రం హక్కులు కల్పించట్లేదన్నారు. 1/59 చట్టం వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతాలలో నివసించే గిరిజనులకు గిరిజనేతరులకు అనేక భూతాగాధాలు జరిగే ఇరువక్షాల ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని తరువాత ఈ చట్టం సవరణ చేసి 1/70 చట్టం తీసుకు రావడం జరిగిందన్నారు. చట్టం వల్ల ఇబ్బందులు దృశ్య అప్పట్లో మా పూర్వీకులు హైకోర్టును ఆశ్రయించగా సెటిల్మెంట్ ఆఫీసర్‌ను నియమించారు. అప్పుడు మా రికార్డులు పరిశీలించి మా భూములకు అప్పట్లో సెటిల్మెంట్ పట్టాలు మంజూరు చేశారు. అనంతరం మా రైతులకు పాస్ పుస్తకాలు కూడా మంజూరు చేశారు. అప్పటివరకు సజావుగా సాగుతున్న మా వ్యవసాయము 2000 సంవత్సరం నుంచి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పుస్తకాలు కొరకు అనంతగిరి ఎమ్మార్వో దరఖాస్తు చేయగా మా రికార్డుల పరిశీలించి 2003లో పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు అప్పటి కలెక్టర్ అంగీకారం తెలిపారు. అనంతరం షెడ్యూల్ ఏరియా లో నాన్ షెడ్యూల్ వారికి ఏ విధంగా పట్టా ఇస్తారని ఇది కబ్జా చేసిన భూమిని కొంతమంది ఫిర్యాదు చేయగా నిలుపుదల చేశారు. అప్పటినుండే కోర్టులకు, అధికారుల వద్దకు కాళ్లు అరిగేలా తిరిగామని అయినప్పటికీ మాకు న్యాయం జరగలేదని వాపోయారు. ఇప్పుడు కొత్తగా 69 జీవో తీసుకువచ్చి మమ్మల్ని ఈ ప్రాంతం నుంచి తరిమి వేయడానికి ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పరిష్కారం చూపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆదివారం నుంచి శాంతియుత దీక్షలు చేపడుతామని తెలిపారు. విలేకరుల సమావేశంలో కొట్టానా అక్కు నాయుడు, తోట దేవుడు, కొట్టాన రామనాయుడు, మిగతాడు శ్రీను, దారపురెడ్డి అప్పలనాయుడు, గౌర్ రెడ్డి దేవుడు నాయుడు సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏయూలో తొలి దళిత మహిళా వీసీ సమతకు తీవ్ర అవమానం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒకపక్క నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు అని వారికి పెద్ద పీట వేస్తున్న అంటూ ప్రచారం చేస్తూ మరో పక్క ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తొలి దళిత మహిళ విసి ఆచార్య సమతకు తీరని అవమానం, అపచారం జరుగుతోందని, జనసేన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. శనివారం పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 24 వ తేదీన సమత ఇన్చార్జి వీ సీ గా ప్రసాద్ రెడ్డి స్థానం లో నియమితులయ్యారని, అయితే అప్పటి నుంచి రిజిస్ట్రార్ ఎం జేమ్స్ స్టీఫెన్ నేతృత్వంలోని ప్రసాద రెడ్డి వర్గం ఆమెను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అప్పటి వీ సీ ప్రసాద్ రెడ్డి పార్టీ నేతలా వ్యవహరించారన్నారు. విశ్వ విద్యాలయం ను ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుగా మార్చారని, విజయ్ సాయి రెడ్డి మద్దతుతో ఆయన నిబంధనలకు విరుద్ధంగా , నియంతలా చెలరేగిపోయారన్నారు. ఇన్చార్జి వీ సీ గా సమత నియామకం జరిగినప్పటి నుంచి మాజీ విసి ప్రసాద్ రెడ్డి అండదండలతో రిజిస్ట్రార్ స్టీఫెన్ ఆమెను పట్టించుకోవడం మానేశారని అన్నారు. ఈ మీడియా సమావేశంలో జనసేన ప్రాంతీయ సమన్వయ కర్త త్రివేణి, పోతు వెంకట ప్రసాద్, తెలుగు లక్ష్మి పాల్గొన్నారు.

మూడు రోజులు ముందే ఇంటి బాట

విశాలాంధ్ర - హుకుంపేట: సంక్రాంతి సందర్భంగా పాఠశాలలు ఈ నెల 9వ తేది నుంచి సెలవులు ఇస్తుంటే ముందుగానే విద్యార్థులు పాఠశాలు విడిచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. శనివారం ఉదయం నుంచి హుకుంపేట మండలం పరిధిలోగల పలు పాఠశాలలా విద్యార్థిని, విద్యార్థుల స్కూల్లో వద్ద తల్లిదండ్రులు వెళ్లి ఆటో లలో, బైక్లలో ఎక్కించుకొని విద్యార్థులను మండల కేంద్రం చేరుకొని సంతకు వచ్చిన తల్లిదండ్రుల తో వెళు న్నారు. మూడు రోజుల ముందే పాఠశాలలు విడిచి వెళ్లిపోతున్నా ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు.

గిరిజన యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - వై.రామవరం: అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండలం మునసలపాలెం గ్రామం లో ఓ గిరిజన యువకుడు ఆత్మ హత్య కు పాల్పడ్డాడు. ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మునసాలపాలెం గ్రామానికి చెందిన బచ్చెల బల్లబ్బా యి రెడ్డి..25..తన ఇంట్లో ఉన్న రెండు కాడి ఎద్దులను అమ్మేసి మోటారు బైక్ కొనుక్కుంటానని తల్లిని అడగ్గా అవి చనిపోయిన మీ నాన్న కు గుర్తు గా ఉండాలి,పైగా ఆ ఎద్దులు వ్యవసాయానికి ఉపయోగపడేవి అవి అమ్మ వద్దు అని చెప్పడం తో మనస్తాపం చెందిన బల్లాబ్బా యి రెడ్డి ఈ నెల రెండున ఇంటి ఎదురుగా గడ్డిమందు, గుళికలు కలిపిన సేవించాడు.తొలుత అడ్డతీగల అనంతరం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.మృత దేహాన్ని పోస్టు మార్టం కు తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

ప్రతీ గ్రామంలో విద్యుత్ వెలుగులు

విశాలాంధ్ర - హుకుంపేట: సిఎం జగనన్న పాలన లో ప్రతీ గ్రామల్లో వీధి దీపాలతో వెలుగులు కనిపిస్తుందని అరుకు నియోజకవర్గం ఇన్‌చార్జి, ఎంపి గొడ్డేటి మాధవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆమె పర్యటించారు. నియోజక వర్గం ఇన్‌చార్జిగా ఎన్నికై మొదటిసారి హుకుంపేటలో రావడంతో స్థానిక నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. స్వీట్లు తినిపించుకున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడీవో కార్యలయంలో ఎంపి నిధులతో మంజురైన వీధి దీపాలు, పాగింగ్ మిషన్లు, ఫైర్ సిలిండర్లు సర్పంచ్‌లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో పంచాయతీలకు నిధులతో పాటు కనీసం వీధి దీపాలు కరువైందని అన్నారు. జగనన్న ప్రభుత్వం హయాంలో ఏ గ్రామంలో చూసిన వీధి దీపాల వెలుగులు కనిపిస్తుందని, దోమలు నివారణకు పాగింగ్ మిషన్లు, ఫైర్ సిలిండర్లు ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, ఈవోపీఆర్డి అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు, మండల సర్పంచ్లు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి గీత రూ 3.లక్షలు విరాళం

విశాలాంధ్ర- వై.రామవరం: మాజీ ఎంపీ కొత్తపల్లి గీత వై.రామవరం మండలం గురమందా విశ్వనాథ స్వామి ఆలయ అభివృద్ధికి రూ 3లక్షలు విరాళాన్ని అందచేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులు పల్లాలా వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ గొర్లే శ్రీకాంత్,ఆదివాసీ జిల్లా అధ్యక్షులు వెదుల్ల లచ్చి రెడ్డి ల సమక్షం లో రూ 3లక్షలు నగదు అందించారు. కార్యక్రమం లో పల్లాళ విస్వరెడ్డి, పందురెడ్డి, కృష్ణా రెడ్డి, మడిగొంట వెంకటేశ్వర రావు లు పాల్గొన్నారు.

న్యూ ఏపీ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షునిగా పి.అచ్చుతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ వేణుగోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశాఖపట్నంలోని లయన్స్ క్లబ్ వేదికగా శనివారం న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారులుగా నమ్మి శ్రీనివాస రావు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (సీబిఐ) వ్యవహరించగా, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ నుండి ఎంపీ మాణిక్యాలరావు, తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి కె.శ్రీహరి పరిశీలకులగా హాజరయ్యారు. న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పి.అచ్యుత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ వేణుగోపాలరావు, కోశాధికారిగా బి.అర్జున్ రావు, ఉపాధ్యక్షులుగా ఎం.అచ్చెన్నాయుడు, నాయబ్ రసూల్, సంయుక్త కార్యదర్శులుగా దొరబాబు, కొమర భాస్కరరావు, కె.జగన్ మోహనరావు, కార్యవర్గ సభ్యులుగా జి.శ్రీనివాసరావు, ఎం.సాయిబాబా, అంకంరావు, లింగేశ్వరుడు, జ్యోతి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

5 కిలోల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బొడ్డపాలెం లేఔట్ వద్ద శనివారం అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా రైడ్ నిర్వహించి ముగ్గురు నిందితులను పట్టుకొని ఐదు కేజీల గంజాయి, మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఒడిస్సా, కోరాపోట్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు సుబా పాంగి, సంధ్య మారి, కొర్ర రమేష్, వీరు వృత్తిరీత్యా ఒకరు లేబర్ ,కారు డ్రైవర్, కార్మికులుగా గుర్తించారు. కేసు నమోదు చేసి ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

2047 నాటికి సుసంపన్న భారత్ ప్రధాని మోదీ లక్ష్యం

బీజేపీ కన్వీనర్ గొర్లె రామునాయుడు

విశాలాంధ్ర - పరవాడ: 2047 నాటికి సుసంపన్న దేశంగా భారత్‌ను తీర్చిదిద్దరిమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని భారతీయ జనతా పార్టీ పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రామునాయుడు స్పష్టం చేశారు. పరవాడ, వెన్నెలపాలెం గ్రామాల్లో శనివారం జరిగిన వికాసిత భారత సంకల్ప యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన బహిరంగ సభలలో రామునాయుడు మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలను సంపన్నులు చేయడం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముద్ర యోజన, విశ్వకర్మ యోజన, ఆయుష్మాన్ భవ, సుజల ధార, ఉపాధి హామీ గ్రామీణ సడక్ యోజనవంటి పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అంతకుముందు మహిళలు, డ్వాక్రా సంఘాల సభ్యులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. సర్పంచులు అప్పలనాయుడు అప్పారావు బిజెపి నాయకులు మోస రామకృష్ణ వాసుపల్లి సోమశేఖర్ అభిరామ్, అధికారులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ కాలనీకి నీరు కరెంటు కాలువలు లేకుండా చేశారు.. వెన్నెల పాలెం పంచాయతీలో గత తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్టీఆర్ కాలనీకి నీరు కాలువలు కరెంటు లేకుండా చేశారని అక్కడి ప్రజలు రామునాయుడుకు విన్నవించారు. గత నాలుగేళ్లుగా చీకట్లోనే ఉంటున్నామని తాగడానికి నీరుకూడా లేదని వారు వాపోయారు. దీనిపై స్పందించిన రామనాయుడు సభ్య సమాజంలో ఇలాంటి పరిస్థితులు దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్కడ కరెంటు నీరు సమస్యను పరిష్కరించాలని కోరారు అధికారులు స్పందించకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ పథకాలు అందించడంలో వైకాపా ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - చింతపల్లి : -అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో వైకాపా ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెదేపా పాడేరు నియోజకవర్గ పరిశీలకుడు రాజమండ్రి నారాయణ అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో మండలంలోని చౌడుపల్లి పంచాయతీ వాముగడ్డ కొత్తూరు గ్రామంలో శనివారం బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణంతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన గ్రామస్తులకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ పథకాల పేరుతో మోసగించారని ఆరోపించారు. వైకాపా నాయకుల మాయ మాటల భ్రమలో పడి మరో మారు వైకాపాకు ఓటు వేస్తే ఆయన చేసిన అప్పులు ప్రతి ఒక్కరికి భారంగా మారి బిక్షాటన చేసుకునే పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మన్య ప్రాంతాన్ని సర్వనాశనం చేశారని, గిరిజనులకు హాని కలిగించే బాక్సైట్ తవ్వకాల జీవో 97 ను రద్దు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని, బాక్సైట్ తవ్వకాల అనుమతి ఎందుకు రద్దు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కమిటీ సభ్యులు భీమన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు గొల్లోరి మంగు, బూత్ కన్వీనర్ లోకేష్, నాగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్షన్ కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: వైసిపి ప్రభుత్వం రాజకీయ ప్రచారం కోసం 1వ తేదీన ఇవ్వవలసిన పెన్షన్లు ఇవ్వకుండా పెన్షన్‌దారులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎంపీపీ కారము లక్ష్మి పేర్కొన్నారు. శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రేఖపల్లి పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల ఎంపీటీసీ కారం లక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంత బాబు మండల కార్యదర్శిలను సచివాలయ సిబ్బందిని వాలంటీర్ల ద్వారా పెన్షన్లను మండల కేంద్రానికి తరలించాలని ఒత్తిడికి గురిచేసి బెదిరించడం ఇది చాలా తీవ్రమైన నైతికమైన చర్య అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సభ్యులు సత్తిబాబు, గుండెపుడి లక్ష్మణ రావు, సోడి మల్లయ్య, చీరపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

రా కదిలి రా తెలుగుదేశం పిలుస్తుంది : బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలకాలని, మన రాష్ట్రాన్ని ఈ సైకో పాలన నుండి కాపాడు కోవడానికి ప్రజలందరూ ముందుకు రావాలని, జగన్ రెడ్డి అవినీతి అక్రమాల నుండి తుద ముట్టించేందుకు మన అందరి బాధ్యత అని రా కదిలి రా తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజలను చైతన్య పరచడానికి ముందుకు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను విడగొడుతున్నారని, రానున్న ఎన్నికల్లో మరల ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి అనేక కుట్రలో కుతంత్రాలతో సోషల్ మీడియాలో వైసిపి గ్రూపులు పెట్టి, ప్రతిపక్ష పార్టీల కుటుంబ సభ్యులను, తెలుగుదేశం పార్టీలో బలమైన నాయకులను టార్గెట్ చేస్తూ, బడుగు బలహీన వర్గాల మహిళలను మానప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ప్రజలకు భద్రత లేకుండా పోయిందని, పోలీసులను అడ్డం పెట్టుకొని బాధితులపైనే తిరిగి అక్రమ కేసులు బనాయిస్తున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలు దగావడ్డారని నాగ జగదీశ్ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారని దీనికి సిఐడి అధికారులు సహకరిస్తున్నారని, రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ గతి తప్పిందని, వీటన్నిటి నుండి ప్రజలకు రక్షణగా ఉండాలంటే మరలా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు రావాలని, నాడు ఎన్టీఆర్ పిలిపిచ్చిన రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది, మరలా చంద్రబాబు రా కదిలిరా అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలో చేపట్టారని, కనిగిరి సభలో వైసిపి ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనపడిందని, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని నాగ జగదీష్ అన్నారు.

విలీన మండలాల్లో యమకూపంలా ప్రభుత్వ పాఠశాలలు : బీజేపీ

విశాలాంధ్ర - చింతూరు : విలీన మండలాల్లోనీ బొడ్డుగూడెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని 39మంది విద్యార్థినులు అసుపత్రి పాలవగా నిన్న కూనవరం మండలం నర్సింగపేట లో మడకం సంధ్య అనే 7వ తరగతి అమ్మాయి విష జ్వరంతో అధికారుల నిర్లక్ష్యం వలన మరణించడం చూస్తుంటే విలీన మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చదివించాలన్నా తీవ్ర భయాందోలనకు గురవుతునన్నారు. అన్ని ఆశ్రమ పాఠశాలల్లో చింతూరు ఐటీడీఏ నిర్లక్ష్యంతో తీవ్ర అపరిశుభ్రత నెలకొంది. వంటలు సరిగా వండక ఉడికీ ఉండకని ఆహారం విద్యార్థులకు అందిస్తుండటంతో అస్వస్థతకు గురవుతున్నారు. ఆశ్రమ పాఠశాలల పరిసరాలు అపరిశుభ్రతతో దోమలు పెరిగి విష జ్వరాల భారిన పడుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆశ్రమ పాఠశాలలకు సంపుతునన్నారా లేదా బందెల దొడ్డికి పంపుతున్నారా అనే విషయం తెలియడం లేదని ఆందోళన చెందుతున్నారు. బొడ్డుగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల అస్వస్థతకు గల కారణాలు విచారించిన అధికారులు అందుకు కారణమైన వారిపై ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలి. మరుగుదొడ్ల క్లీనింగ్ లేకపోవడంతో దుర్గంధంలోనే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. చింతూరు ఐటీడీఏ పక్కనే ఉన్న కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలో కూడా గతంలో ఫుడ్ పాయిజన్ జరిగినా పట్టించుకునే నాథుడే లేకుండా పోయింది. గతంలో కోతులగుట్ట కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో విష జ్వరానికి గురైన విద్యార్థిని ఇంటికి వెళ్ళిన తరువాత విష జ్వరం తీవ్రమై చనిపోవడం జరిగింది. అంతకు ముందు ఏకలవ్య పాఠశాలలో గిరిజన విద్యార్థిని మరణించిన విషయం నాయకులు గుర్తు చేశారు. ఈవిషయమై ప్రభుత్వ యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేసి పాఠశాలల పనితీరును పట్టించుకోవడం లేదని భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల పార్టీ అధ్యక్షుడు డీవీఎన్ రమణారెడ్డి (చిట్టిబాబు), నాయకులు కట్టం ముత్తయ్య, శ్రీరాములు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీడీఏ అధికారులు ఈవిషయమై పూర్తి స్థాయి విచారణ జరిపి ఆశ్రమ పాఠశాల్లో జరుగుతున్న అవకతవకలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఐటీడీఏను బీజేపీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా అలీ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండల కాంగ్రెస్ అధ్యక్షడిగా తాను నియమితులైనట్లు ఎస్ కె ఎం మహబూబ్ అలీ తెలిపారు,రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు,అల్లూరి జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు తనకు ఈ అవకాశం కల్పించారని అలీ తెలిపారు,తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్ష పదవి ఇచ్చినందుకు వారిరువురి ధన్యవాదాలు తెలిపారు.

వాడ వాడల పెన్షన్ కానుక పెంపు కార్యక్రమాలు

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో వివిధ పంచాయతీలో పెన్షన్ల కానుక పెంపు కార్యక్రమాలు తో సందడిగా మారాయి. జోగంపేట సిహెచ్ నాగపురం పాత కృష్ణ దేవి పేట తదితర పంచాయితీలో సర్పంచులు పెన్షన్లను అవ్వ తాతలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిహెచ్ నాగపురం సర్పంచ్ రఘురామచంద్రరావు మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి జగనన్న పెన్షన్లను 3 వేలకు పెంచి ఇస్తున్నారని ఆయన అన్నారు రాబోయే సార్వత్రికి ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలు అందరూ ఆశీర్వదించాలని ఈ సందర్భంగా అన్నారు

ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - కోటవురట్ల : బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందించడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని చౌడువాడ సర్పంచ్ సేనాపతి గోపాలకృష్ణ అన్నారు. శనివారం గ్రామంలో వైయస్సార్ పింఛన్ కానుక కార్య క్రమంలో భాగంగా అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన మళ్లీ రావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాలకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి పొందాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ 3000 రూ.పెంచి అవ్వా, తాతల రుణం తీర్చుకున్నారు.

పన్ను చెల్లింపుదారులే జాతి నిర్మాతలు

ఆదాయ పన్ను శాఖ అధికారి అర్చన చౌదరి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆదాయపు పన్ను శాఖ, విశాఖపట్నం డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, ఆర్థిక మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో "టాక్స్ పేయర్స్ హబ్"ని నిర్వహిస్తోంది. భారతదేశంలో జనవరి ఆరు నుంచి 8వ తేదీ వరకు టాక్స్ పేయర్స్ హబ్ (ఇకపై టి పీ హెచ్ అని పిలుస్తారు) ఏర్పాటు చేశారు. ఈ హబ్ పాండురంగా పురం బీచ్ రోడ్ సమీపంలోని జీ వీ ఎం సీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్, వద్ద ఏర్పాటు చేశారు. ఆదాయ పన్ను శాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ (ఢిల్లీ) అర్చన చౌదరి శనివారం ఈ హబ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పన్ను చెల్లింపు దారుల ఫిర్యాదులు, సందేహాలు నివృత్తి చేయడానికి ఈ హబ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. ఈ హబ్ ఉదయం 10 నుంచి రాత్రి 8 వరకు పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ - తెలంగాణ ప్రినిపాల్ చీఫ్ కమీషనర్ మిటాలి మధుస్మిత, ఎం. భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్, (ఒడిశా), ఏ కే. మహపాత్ర, ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్ అతిధులుగా పాల్గొన్నారు. స్థానిక అధికారులు మాట్లాడుతూ, పన్ను చెల్లింపుదారుల సేవలకు, స్వచ్ఛందంగా సమ్మతి కోసం డిపార్ట్‌మెంట్ చొరవలను ప్రదర్శించడానికి టైర్-2 , టైర్-3 నగరాల్లో డిపార్ట్‌మెంట్ ఉనికిని బలోపేతం చేయడానికి, విశాఖపట్నంతో సహా దేశంలోని ఏడు నగరాల్లో టాక్స్ పేయర్స్ హబ్‌ను నిర్వహిస్తుంది అన్నారు. "పన్ను చెల్లింపుదారుల కేంద్రం" యొక్క లక్ష్యం ప్రతి పన్ను చెల్లింపుదారుడు జాతీయ నిర్మాత అనే థీమ్‌తో ప్రజలకు అవగాహన కల్పించడం, చేరువ చేయడం. టి పీ హెచ్ యొక్క థీమ్ "ప్రతి పన్ను చెల్లింపుదారుడు జాతి నిర్మాత అని తెలిపారు. పన్ను చెల్లింపుదారుల హబ్ మూడు రోజులపాటు ఏర్పాటు చేయబడుతుంది. పన్ను చెల్లింపుదారుల /కాబోయే పన్ను చెల్లింపుదారులకు పలు సేవలను అందిస్తుంది అని చెప్పారు. ఇ ఇన్ఫర్మేషన్ కియోస్క్ లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు మరింత సంబంధితంగా ముఖ్యమైనదిగా ఉండే చట్టం, ప్రక్రియలో తాజా పరిణామాల గురించి సమాచారాన్ని అందించడం. ఫిర్యాదుల సులభతరం కోసం ఫిర్యాదు నమోదు కియోస్క్ ఏర్పాటు చేయబడింది అన్నారు. భవిష్యత్ పన్ను చెల్లింపుదారులకు కియోస్క్ ఆకర్షణీయంగా ఉండేలా బోర్డు గేమ్‌లను కలిగి ఉన్న విద్యా కియోస్క్ పిల్లల కోసం కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రత్యేక పిల్లల కార్నర్ చేర్చబడుతుంది. ఇంగ్లీషు, హిందీ భాషల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఆదాయపు పన్ను, పన్ను చెల్లింపుదారుల సేవలు, పన్ను సమ్మతికి సంబంధించిన అవగాహనను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమంలో భాగంగా వీధి నాటకం, పిల్లల కోసం క్విజ్, మ్యాజిక్ షోలు, ఆటలు, పెయింటింగ్ పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదాయపన్ను శాఖ విశాఖపట్నం ముఖ్య కమిషనర్ రాజీవ్ కుమార్ సింగ్, అదనపు కమిషనర్ వోనా శ్రీనివాస రావు, డిప్యూటీ కమిషనర్ ఐ.మధుసూదన రావు, అధికారులు భావ నారాయణ, నాగరాజు, అధిక సంఖ్యలో పన్ను చెల్లింపు దారులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు హర్షణీయం

విశాలాంధ్ర - నర్సీపట్నం : న్యాయానికి చిహ్నంగా అంబేద్కర్ విగ్రహం తాడేపల్లి లో ఏర్పాటు చేయడం ఆనందించ దగ్గ విషయం అని, అంబేద్కర్ లాయర్ గా పదిమందిని రక్షించే సమయంలో తన భార్య చనిపోయిన విషయం కూడా ఖాతరు చేయని ధైర్య శాలి, త్యాగమూర్తి అని ఆర్డిఓ హెచ్‌వీ జయరాం అన్నారు.శనివారం మున్సిపాలిటీ లోని పెద్ద బొడ్డేపల్లి బ్యాంకు కాలనీలో "దళిత సేవ పరిరక్షణ" ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమానికి ఆర్డిఓ తో పాటు జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాదగిరి దాసు డీ యస్ పి సంఘం జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డిఓ హెచ్ వి జయరాం మాట్లాడుతూ.. అమరావతిలో సబ్ కలెక్టర్ కార్యాలయం లో భారీ స్థాయిలో న్యాయానికి చిహ్నం అనే పేరుతో భారీ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ సమయంలో ఇటువంటి కార్యాలయాలు ఏర్పాటు చేయడం అభినంది ంచదగిన విషయం అన్నారు. వాడవాడలా అంబేద్కర్ గురించి ఆయన త్యాగం గురించి తెలిసేలా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో.. మండల విద్యాశాఖ అధికారి చీడిపల్లి తలుపులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు అడిదెల బాబూరావు, దైవ సహాయ రెల్లి సంఘం నాయకులు మజ్జి దినేష్ కుమార్ ,క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కొండలరావు, సీనియర్ దళిత నాయకులు లొండా ఎల్లాజీ, బీసీ సంఘం జిల్లా నాయకులు పులిగా మురళి, దళిత సేవ పరిరక్షణ మండల అధ్యక్షుడు మల్లవరపు సతీష్, విద్యుత్ శాఖ ఉద్యోగి చిట్ల జోజి బాబు, కాపు సంఘం నాయకులు కరణం అప్పలనాయుడు, పెదబొడ్డేపల్లి అంబేద్కర్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గెలుపొందిన జట్లకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ కుమారి కళ్యాణ మండపంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపి.ఎం.ఎస్. ఎం.ఈ.డిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గెలుపొందిన జట్లకు కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ,బురెడ్డి గోపి, చుక్క పైడిరాజు రెడ్డి, కంపర సత్తిబాబు, బందారు శ్రీనివాసరావు, ఊటపల్లి గోవిందు, తమ్మి రెడ్డి, కడితి రాజు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, రమణ, దాసరి శ్రీను, సుదర్శన్, గొడ్డు నాగరాజు, చిక్కాల ఈశ్వరరావు, నానాజీ, తాతారావు, గంగరాజు, అప్పన్న, వాసు, కనకరాజు, సచివాలయాల సెక్రటరీలు, కన్వీనర్లు, ఆర్పీలు, గృహసారథులు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

తైలం కుటుంబాన్ని పరామర్శించిన శీతంశెట్టి

విశాలాంధ్ర - దేవీపట్నం : ఇటీవల అనారోగ్యంతొ మృతి చెందిన దేవీపట్నం మాజీ ఆంధ్రభూమి విలేఖర్ తైలం సత్యనారాయణ కుటుంబాన్ని రంప చోడవరం మాజీ టిడిపి శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వర రావు శనివారం ఆయన దినకార్యం సందర్భంగా కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీ లోని ఆయన స్వగృహంలో కుటుంబీకులను కలసి పరామర్శించారు .ఆయన వెంట టిడిపి నాయకులు మీడియా సోదరులు

26వ రోజుకు చేరుకున్న అంగన్వాడిల సమ్మె

విశాలాంధ్ర - ఎటపాక : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు 26 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడం లేదు దీనికి నిరసనగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో అంగన్వాడిలు ప్రభుత్వం ఇచ్చిన యూనిఫామ్ సెల్ ఫోన్లు లకు పూజ చేసి అక్షింతలు జల్లి వినూత్నంగా ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి మాని అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఎటపాక యూనియన్ నాయకులు టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, సూర్యకుమారి, విజయ కుమారి, ఆది లక్ష్మి, సుభద్ర, పుష్ప, సుజాత, మీరా, కమల తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు సమ్మె చేస్తున్న కార్మికులకు కేవీపీఎస్ సంఘీభావం

విశాలాంధ్ర - గొలుగొండ : రాష్ట్రవ్యాప్తంగా 26 రోజుల నుండి అంగన్వాడీ వర్కర్స్ చేస్తున్న నిరసన దీక్షకు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రెల్లి చిరంజీవి మద్దతు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ 26 రోజుల నుండి సమ్మె చేస్తున్నా కనీసం రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం చేస్తానని చొరవ చూపలేదు కానీ అంగన్వాడి టీచర్లై నోటీసులు ఇచ్చి వీధిలోని తొలగిస్తానని విధుల్లోకి చేరాలని వంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు ఇటువంటివి మాను కొని న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని సమాన పనికి సమాన వేతనం వంటి అమలు చేయాలని మినీ వర్కర్లని మెయిన్ వర్కర్లకు గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు అంగ న్వాడి వర్కర్స్ చేస్తున్న పోరాటానికి కెవిపిఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు

శ్రేయ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి : శ్రేయ ఫౌండేషన్ 19వ వార్షికోత్సవము శనివారం నాడు లక్కీ ఫంక్షన్ హాల్, చినముషిడివాడ నందు ఘనంగా జరిగింది.ఈ ప్రోగ్రాంనకు ముఖ్య అతిధిగా జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొన్నారు,ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సంస్థ పెందుర్తిలో విశేష సేవలు అందిస్తున్నందుకు సంస్థ వారికి అభినందనలు తెలుపుతూ శ్రేయ ఫౌండేషను అభివృద్ధికి అందరూ సహాయం అందించాలని,సంస్థకు స్థలం కేటాయించుటకు కృషి చేస్తానని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రేయ ఫౌండేషన్ సెక్రటరీ డా"ఉషాదేవి, స్టాఫ్ సుజాత, శ్రేష్,భాగ్యలక్ష్మి,సంతోషి,కుమారి, మరియు శ్రేయ ఫౌండేషన్ ప్రత్యేక విద్యార్థులు,వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

స్వలాభాపేక్షతోనే పార్టీల ఫిరాయింపు

విశాలాంధ్ర - చింతపల్లి : స్వలాభాపేక్షతో పార్టీ ఫిరాయించే వారికి వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి అనిపించలేదా అని ఎర్రబొమ్మల సర్పంచ్ లోతా పండయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు లేవని, అభివృద్ధి కుంటుపడిందని లేనిపోని అబాండాలు వేసి పార్టీ ఫిరాయింపులకు పాల్పడే కొంతమంది సర్పంచులు, నాయకులు తమ స్వార్థ, సుప్రయో జనాల కోసమే ఆలోచన చేసి వైకాపా ప్రభుత్వంపై లేనిపోని నిందారోపణలు చేయడం తగదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఒక్కొక్క సచివాలయానికి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడాన్ని సర్పంచ్‌లు మరిచారా అని ఆయన ప్రశ్నించారు. అదే క్రమంలో 40 లక్షల రూపాయల నిధులు వెచ్చించి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టడం, గ్రామాలలో సిమెంటు రహదారుల నిర్మాణం, త్రాగునీటి కల్పన, మారుమూల గ్రామాలకు కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రహదారులు, సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న విషయం మరిచారా అని ఆయన ప్రశ్నించారు. పార్టీలో అంతర్గత విభేదాలు, వర్గాలు అనేవి లేకుండా సమన్వయంతో పనిచేసి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో అన్ని స్థానాలలో వైకాపా అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో పనిచేయనున్నట్లు ఆయన తెలిపారు.

అరుకు కాఫీ షాప్ తొలగించటం అన్యాయం

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) కార్యాలయం ఎదుట గిరిజన సహకార సంస్థ, (జిసిసి) ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన అరకు కాఫీ షాప్ ను తొలగించాలని ఐటిడిఎ పి ఓ ఆదేశాలను తక్షణమే వెనక్కి తీసుకో వాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదో కారణాలతో అరకు కాఫీ షాప్ ను వెంటనే తొలగించమని ప్రాజెక్టు అధికారి, ఆదేశాలు ఇవ్వటం సరికాదన్నారు. అది తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. అంతర్జాతీయంగా మంచి పేరు ప్రఖ్యాతలు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన అరకు కాఫీ షాప్ తొలగించడాన్ని పాడేరు ఐటీడీఏ పీవో పునరాలోచించాలని , గతంలో పాడేరు ఐటీడీఏ పీఓ గా పనిచేసిన సలిజమల వెంకటేశ్వర్లు ఒక మంచి ఉద్దేశంతో అందరికీ అందుబాటులో ఉండేలాగా అరకు కాఫీ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాడేరు ఐటిడిఏ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ఆదివాసులకు సేద తీర్చుకొని అధికారులకు తమ బాధలు చెప్పుకోడానికి కోసం దరఖాస్తులు రాసుకోవాలన్నా, అధికారులు లేని సమయంలో గంట రెండు గంటలు బయట వెయిట్ చేయాలన్నా, అరకు కాఫీ పాయింట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలు, స్థానిక ప్రజలు గిరిజన సహకార సంస్థ అందించే నాణ్యమైన కాఫీని త్రాగుతున్నారని, జిసిసి ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నారని, ఈ కాఫీ షాప్ లో గిరిజన ఉద్యోగులే బాధ్యతలు నిర్వహిస్తు న్నారన్నారు. ప్రభుత్వ సంస్థ అయిన మరింత ప్రోత్సహించి జిసిసి కాఫీ షాపును యధావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చంటిబాబు, చందు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగించడం దుర్మార్గం

విశాలాంధ్ర - పరవాడ : అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.2 జారీ చేయడాన్ని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. తక్షణమే జీవోను ఉపసంహరించి, వారి సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్ వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేదిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమన్నారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అభ్యంతరకరమైనదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తోందని ఆగ్రహించారు. ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండించి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు అండగా నిలబడవలసిందిగా గనిశెట్టి కోరారు.

జగనన్న ఇళ్ల నిర్మాణంలో అవినీతి అక్రమాలు

మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో మేజర్ పంచాయతీని ఏ ఎల్ పురంలో జగనన్న ఇల్లు నిర్మాణంలో అవినీతి మరియు పెన్షన్ పెంపు ను గొప్పగా ప్రసారం చేసుకున్న వైసిపి నాయకులు సిగ్గుపడాలని మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏ ఎల్ పురం గ్రామంలో 273 మందికి జగనన్న ఇల్లు మంజూరు చేస్తే అందులో 40 మంది వరకు అనర్హులు ఉన్నారని ఆయన అన్నారు.10 నుండి 15 సంవత్సరాలు క్రితం నిర్మించుకున్న ఇల్లుకు మరియు రెండు మూడు అంతస్తులు ఉన్న బిల్డింగులకు పేమెంట్లు ఎలా చేస్తున్నారని ఆయన అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ ఆరంభంలో వెయ్యి రూపాయలు పెన్షన్ ఎటువంటి ప్రచారం లేకుండా చంద్రబాబు నాయుడు 2000కు పెంచారని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాలలో 250 రూపాయలు పెంచుకుంటూ ఎన్నికలకు రెండు నెలల ముందు మరో 250 పెంచి గొప్పతనంగా ఆర్భాటంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా సెంటు భూమి కూడా వ్యవసాయం చేయని వాలంటీర్లు వైసీపీ పార్టీ అనుచరులు పేర్ల మీద కౌలు రైతులు కంద నమోదు చేసి వచ్చిన డబ్బుని నాయకుల స్వాహా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రుత్తలశివరామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు లగుడు రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణ విజయపరంపరను ఏపీలోను కొనసాగిస్తాం

ఏఐసిసి కార్యదర్శి రుత్తల శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర - పెందుర్తి : తెలంగాణ, కర్నాటకలో సాగిన కాంగ్రెస్ విజయ పరంపరను ఏపీలోను కొనసాగిస్తామని ఏఐసిసి కార్యదర్శి రుత్తల శ్రీరామ్మూర్తి అన్నారు. పెందుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా శనివారం ఉదయం పెందుర్తి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీఉల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల పార్టీలోకి రావడంతో కాంగ్రెష్ శ్రేణులలో నూతన ఉత్సాహం వచ్చిందన్నారు. నేటి నుంచి 60 రోజులు పాటు అన్ని ప్రాంతాల్లో నిర్విరామంగా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం సమావేశానికి హాజరైన స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో సాగిన విజయ పరంపర త్వరలోనే ఆంధ్రాను తాకనున్నదని చెప్పారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వినకొండ రాము,, కొమ్మోజి లక్ష్మోజి, ముక్క రాము నాయుడు, వెంకటరమణ పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర పథకాలను వినియోగించుకోవాలి



విశాలాంధ్ర - కే కోటపాడు : గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులు మిగిలి ఉన్నట్లయితే తప్పనిసరిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని మాడుగుల నియోజకవర్గ ప్రత్యేక అధికారిని ఈ నాగలక్ష్మి కోరారు. శనివారం ఈ మండలం సూది వలస, పాతవలస గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొని మాట్లాడారు. భారత ప్రభుత్వం దేశ ప్రజలకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టిందని, అవి పూర్తిస్థాయిలో ప్రజలకు అందిం చాలన్న ఉద్దేశంతో ఈ సంకల్ప కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు కేంద్ర పథకాలను క్లుప్తంగా వివరించి పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రసాద్ సర్పంచ్ ఆదిరెడ్డి సన్యాసినాయుడు ఎంపీటీసీ వర్రీ రామనాయుడు బిజెపి నాయకులు అప్పలకొండ కుమార్ బుద్ధ అమర్నాథ్ వర్రీ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.